# 2021 మే 1న జరిగిన ప్రత్యేక సమావేశం యొక్క మినిట్స్

## సమయం: సా: 7:30

## హాజరైన సభ్యులు: 32

*శిష్టకరణం యువసేన బృందం సభ్యులు:*

| | | |
|---|---|---|
| అవిలాల శ్రీధర్ | మోహన్ పాట్నాయకుని | కె. ఎన్. నిరంజన్ బాబు |
| కరణం ఏడుకొండలు | యేలూరి రమేష్ | సంతోష్ కుమార్ బెహరా |
| డొంకాడ నాగేంద్రబాబు | మాహవీర్ భరత్ కుమార్. | |

*ప్రత్యేక ఆహ్వానితులు:*

| | | |
|---|---|---|
| డాక్టర్ భీమరావు | ఎ. ఆర్.కె. రావు | డి. వి. కృష్ణారావు |
| బి. సత్యరావు | బి. ఆర్. ఎం. పాత్రో | సాయిబాబు |

*శిష్ట కరణం ఐక్యవేదిక సభ్యులు:*

| | | |
|---|---|---|
| చంద్ర బాబు జె. వి. | నరేష్ దశిమంత్రి | నరహరి నాథ్ |
| నరసింహారావు | రవి కరకవలస | శశి కుమార్ వురిటి |
| సాయిభూషణ్ రావు | ఆనంద్ కుప్పిలి | లుంబూరు శ్రీనివాస |
| డి. చంద్రమౌలి | గణపతి లోచెర్ల | భాసురి శ్రీనివాస్ |
| పక్కి శైలజ | సాయి కుమార్ | వికాస్ |
| అరుణ్ కుమార్ యేలూరి | | |

*గుర్తించని సభ్యులు:*

| | |
|---|---|
| ఎ బి ఎస్ ఐ వి | స్టార్ జెమర్ |

# సమావేశ సారాంశం

ఈ సమావేశం శిష్ట కరణం యువసేన బృందంగా ఈ యువసేన యొక్క పనిని శిష్ట కరణం ఇక్య వేదిక, గూగుల్ మీట్ లో వ్యక్తీకరించడానికి అవకాశం ఇచ్చే ఉద్దేశంతో నిర్వహించబడింది.

మొదటగా శిష్ట కరణం యువసేన తరఫున మోహన్ పట్నాయక్ గారు పెద్దలను మరియు యువకులను ఆహ్వానించి మీటింగ్ ప్రారంబించారు. యువసేన అంటే ఒక సేన అని ఇక్కడ అందరూ సైనికులే కానీ నాయకులు ఉండరని పెద్దల అడుగుజాడల్లో మార్గదర్శకాల లో నడుచుకుంటామని ఇక్కడ అందరికీ మాట్లాడే హక్కు ఉందని ఎవరైనా తప్పుగా మాట్లాడితే సవరిస్తామే కానీ ఎ చర్య తీసుకోవటం అనేది అతనితో సంభాషించిన తర్వాత జరుగుతుందని యువత అందరికీ ఇది అభ్యసించుటకు మాత్రమే అని కులం వైపు అడుగులు వేసే యువతకు మార్గదర్శకంగా ఈ యువసేన మారుతుందని కోరుతూ ఉపన్యాసం ముగించారు.

తర్వాత సంతోష్ కుమార్ బెహరా గారు మాట్లాడుతూ యువసేన ప్రారంభించటం తనకెంతో ఆనందం అని ఇంత మంది పెద్దలను చూడటం ఎంతో నయనానందకరం అని పెద్దల మార్గదర్శకాలతో యువత మేము ముందుకు వెళతామని ఆయన చెప్పారు

తర్వాత ఏలూరు రమేష్ గారు మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో శిష్టకరణం వారందరి గురించి మరియు తాను అందరికన్నా చిన్న వాడినని ఇప్పుడే కులం వైపు అడుగులు వేస్తున్న వాడినని పెద్దలు నిర్దేశించిన మార్గంలో తాను పయనించి కులానికి సేవ చేయాలని అతని అభిలాష వ్యక్తం చేశారు

తర్వాత కరణం ఏడుకొండలు నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం కృష్ణపట్నం గ్రామం నుంచి అని పరిచయం చేసుకొని ఆయన కరణం కులస్తుడని ఇక్కడ ఆయనతోపాటు 300 కుటుంబాలు కరణం వారే ఉన్నారని వారి స్థితిగతులు మరియు ఆచార సాంప్రదాయాలు అన్నీ కూడా పెద్దలకు మరియు యువకులకు విశదీకరించారు.

తర్వాత కరణం నిరంజన్ బాబు చిత్తూరు నుండి అని పరిచయం చేసుకొని అక్కడ ఆయన కూడా కరణం కులస్తుడని మరియు వారి జీవన విధానం గురించి వివరించారు యువసేన స్థాపించటం చాలా ఆనందం అని మమ్మల్ని అందర్నీ కూడా భాగస్వామ్యం చేయడం సంతోషమని వారి భావం వ్యక్తం చేశారు

తరువాత పెద్దలు, గౌరవనీయులు, శ్రీ ఏ ఆర్ కె రావు గారు యువసేన ను ఉద్దేశించి యువసేన అనేది మంచి ఆలోచన అని, భవిష్యత్తు మీ చేతిలో ఉంది, దేశమంతటా ఉన్న యువతను ఏకం చేయాలి అందరం సంఘటితం కావాలి అందరూ ఒక తాటిపైకి వచ్చి కులం విశిష్టమైనదని దాని ప్రాముఖ్యత తెలుసుకుని ముందుకు సాగాలని అన్నారు ఆయన రాస్తున్న పుస్తకంలో మన కుల గోత్రాలు ప్రస్తుత

పరిస్థితులు గురించి రాశామన్నారు ఎప్పుడో వర్ణాలతో నుంచి కులం ఎలా పుట్టింది మరియు బ్రాహ్మణుల్లో వైదికులు నియోగులు అనే భాగాలు ఉన్నాయని మన యువత శిష్టకరణం గా గుర్తు ఎరిగి నడుచుకోవాలని సూచన ఇచ్చారు.

తరువాత పెద్దలు శిష్టకరణం కులంలో దొరికిన కవి కవీశ్వరులు కవి పుంగవులు అందరినీ కవితాత్మక దృష్టితో సంబోధించే పెద్దలు శ్రీ బలివాడ సత్యారావు గారు సంభాషిస్తూ ముందుగా అందరికీ శుభసాయంత్రం అని ప్రారంభించి అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అన్న నినాదంతో యువతకు మార్గదర్శకాలు ఇచ్చి ఆయన కవితాత్మక ప్రస్తావనతో ఉదాహరణగా కులం యొక్క స్థితిగతులు వివరించారు యువసేన ముందుకు వెళ్లాలని మార్గదర్శకంగా నిలవాలని కొనియాడారు

ఇలా యువకులందరూ మాట్లాడిన తర్వాత ముందుగా పెద్దలు సీనియర్ నాయకులు, యువతకు ఉత్తేజం, వక్త, మార్గదర్శకులు గౌరవనీయులు శ్రేయోభిలాషులు అయిన పెద్దలు శ్రీ డివి కృష్ణారావు గారు యువసేన గురించి మాట్లాడుతూ యువత నిస్వార్థమైన సేవతో ముందుకు పోవాలి అని, యువతకు రేపు మంచి భవిష్యత్తు ఉండాలని కోరుతున్నారు, ఈ యువత చక్కగా మరియు ఇతర కులాలకు దీటుగా దిశానిర్దేశం కావాలని ప్రోత్సహించారు మన నియమ నిబంధనలకు లోబడి కార్యక్రమాలను చేయాలి, నాయకత్వం కావాలని పరిగెత్త కూడదు నాయకత్వమే మన వెనకాల పరిగెత్తాలి అన్న నినాదం తో, తెలుగు రాష్ట్రాల్లో ఉన్న యువత ను సంఘటితం చేయాలి అని, నాయకత్వాన్ని నాయకులను గౌరవించాలి కరణం శిష్టకరణం కుల అభివృద్ధికి పాటుపడాలి అని హితవు పలికారు

ఇప్పుడు యువత నుంచి ప్రారంభించిన ఇప్పుడు పెద్దలు యువతకు వెన్నుదన్నుగా నిలబడి యువతకు అనునిత్యం సహాయ సహకారాలు అందిస్తున్న శ్రీ బి ఆర్ ఎం పాత్రో గారు మాట్లాడుతూ శ్రీరాములవారికి వానరసేన మాదిరిగా ఈ యువసేన కరణం మరియు శిష్టకరణం కులానికి సేవ చేయాలి అని కరణం మరియు శిష్టకరణం అంతా ఒకటేనని పూర్వకాలంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవుతుందన్న భావనతో మూడు జిల్లాలకే పరిమితమైన మన కులం యువత వల్ల అన్ని జిల్లాలకు వ్యాపించాలని ఆయన కూడా యువత నుంచి వచ్చిన నాయకుడు అని గుర్తు చేసుకున్నారు, ఇప్పుడు ఉన్న నాయకుల తర్వాత ద్వితీయ నాయకత్వం రావాలని అది పెద్దల ఆలోచనలతో మార్గదర్శకాలతో యువత ముందుకు వెళ్లాలి అని హితవు పలికారు

తర్వాత చంద్రమౌళి గారు మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన సమూహం వారికి ధన్యవాదాలు తెలుపుతూ యూత్ లొ వయసు పరిమితి పెట్టాలని సూచనలు ఇచ్చారు

తరువాత పెద్దలు గౌరవనీయులు శిష్ట కరణ కుల సేవకులు అందరికీ మార్గదర్శి శ్రీ సాయి బాబు గారు మాట్లాడుతూ శిష్టకరణాలు అని చెప్పుకోవడానికి కూడా వెనకాడుతున్నారు అలా కాకుండా అందరూ ముందుకు రావాలి ద్వితీయ నాయకత్వం ఖచ్చితంగా ఉండాలి పెద్దలను గౌరవించాలి తమ పనులు తాము చేసుకుంటూ యువసేన ముందుకు రావాలి వారు నివసిస్తున్న గ్రామంలో గాని జిల్లాల లో గాని శిష్టకరణం

వారు ఎంతమంది ఉన్నారు అనేది ఒక లిస్టు వేసుకోవాలని రాష్ట్ర నాయకత్వాన్ని సంప్రదించాలని ప్రతి జిల్లా నుంచి అందరినీ ఏకం చేయాలి అని సేవ చేయాలంటే యువత ముందుకు రావాలి అని హితవు పలికారు

తర్వాత చంద్రబాబు గారు మాట్లాడుతూ పెద్దలు చెప్పినది అక్షర సత్యం అని సేవ చేయాలని మీరే నాయకులు గా ముందుకు కదలాలి అని యువసేన మంచి ఆలోచన అని కొనియాడారు

యువసేన ఆలోచన అద్భుతంగా ఉంది కానీ ఇది ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణాకు మాత్రమే పరిమితం కాకూడదు అని లుంబూరు శ్రీనివాస గారు అన్నారు.

తర్వాత భాసురి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ యువసేన అందరికీ ఆమోదయోగ్యంగా పెద్దలు ఇచ్చిన సలహాలు సూచనలు ధన్యవాదాలు తెలుపుతూ యువసేన ఐకమత్యంతో ప్రణాళికాబద్ధంగా ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటూ మానసికంగా ఆర్థికంగా సహాయం చేయాలని యువత సొంత నిర్ణయాలు తీసుకోకుండా పెద్దలు నిర్ణయాలతో ముందుకు వెళ్లాలని పలికారు.

శిష్టకరణం యువసేన స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక లక్ష్యాలను కలిగి ఉండాలి అని రవి కరకవలస అన్నారు.

పెద్దలు శ్రీ భీమారావు గారు కొద్దిసేపే ఉన్నప్పటికీ యువత అందరినీ కలుపుకొని ముందుకు పోవాలని మన కుల ఉనికి అభ్యున్నతికి పాటు పడాలని యువత నుంచి నాయకులుగా అందరూ ఎదగాలని కోరుకున్నారు.

## సమావేశం సా: 9:30 గంటలకు ముగిసింది.